# పేదలకు అండ.. గులాబీ జెండా

- దేశంలో లేని సంక్షేమ పథకాల అమలు
- కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి
- అభివృద్ధి చూసి ఆశీర్వదించండి
- మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్


మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, తదితరులు

*మణికొండ, అక్టోబర్ 28: పేదలకు అండా గులాబీ జెండా.. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేశామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. మణికొండ మున్సిపాలిటీలో పార్టీ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం మణికొండ ప్రాంతానికి చెందిన వందలాది మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మిషన్‌కాకతీయ, మిషన్ భగీరథ, సీసీ, లింకురోడ్లు, హరితహారం, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ లాంటి ఎన్నో ఆదర్శనీయమైన పథకాలతో పాటు అభివృద్ధిని సాధించామన్నారు. తాను ఎమ్మెల్యేగా చేపట్టిన అభివృద్ధి పనులన్నీ ప్రజల కళ్లముందే కనిపిస్తున్నాయని, చేపట్టబోయే కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి.. వచ్చేది బీఆర్ఎస్ సర్కారేనన్నారు. కాంగ్రెస్ లాంటి మోసపూరితమైన పార్టీ ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి అన్యాయాలు, అక్రమాలకు పెద్దపీట వేసిన చరిత్ర ఆ పార్టీకి ఉందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ మల్లేశ్, మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు బి.శ్రీరాములు, పార్టీ నాయకులు సీతారాం, బషీర్, సత్యనారాయణ, బాబూరావు, శ్రీకాంత్, సదానంద్, పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.*

## ప్రజల మద్దతుతో భారీ మెజార్టీతో గెలుస్తా..

అత్తాపూర్, అక్టోబర్ 28: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని రాంబాగ్ దేవాలయాన్ని శనివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా రాజ్‌పుత్ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో రాజ్‌పుత్ సంఘం పూర్తి మద్దతు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కే ఉంటుందని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తనవంతు బాధ్యతగా కృషి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపుత్ సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న రాజపుత్ సంఘం సభ్యులు

## కొమురం భీమ్‌కు ఘన నివాళి

అత్తాపూర్, అక్టోబర్ 28: మహనీయుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ సూచించారు. అత్తాపూర్ ఆదివాసీ తోటి సేవా సంఘం రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శనివారం కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ హాజరై కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన హక్కులను కాపాడేందుకు మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడారని తెలిపారు. వారి ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీత, సంఘం అధ్యక్షుడు సోయం ప్రభాకర్, ఉపాధ్యక్షులు జి.జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి అతిరం గోవింద్, కోశాధికారి జి.నర్సింహ, కృష్ణ, సదానందం తదితరులు పాల్గొన్నారు.


అత్తాపూర్‌లో కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

## పద్యనాటక రచనలో శర్మకు ప్రథమ బహుమతి

మియాపూర్ , అక్టోబరు 28 : ప్రజా-పద్యం ఆధ్వర్యంలో ఆధునిక సామాజిక స్పర్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పద్య నాటక రచన పోటీల్లో మియాపూర్ హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీకి చెందిన విశ్రాంత మండల విద్యాధికారి, ప్రముఖ కవి, రచయిత కటకం వెంకటరామ శర్మకు ప్రథమ బహుమతి లభించింది. తెలుగు భాషాభివృద్ధికి పాటుపడుతున్న ప్రజా-పద్యం సంస్థ ఈ పోటీలను ఈ ఏడాది జనవరిలో నిర్వహించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 100 వరకు ఎంట్రీలు వచ్చాయి. వాటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన నిర్వాహకులు, 21 ఎంట్రీలను పరిగణనలోకి తీసుకున్నారు. వాటిని లోతుగా అధ్యయనం చేసిన న్యాయ నిర్ణేతలు ఏసీపీ శాస్త్రి, మత్తి భానుమూర్తి, అవసరాల వెంకట్రావ్ విశ్రాంత విద్యాధికారి కటకం వెంకట్రామ శర్మ రచించిన 'బృహన్నర' నాటకం ఉత్తమమైన రచనగా గుర్తించారు. ఆదివారం కూకట్‌పల్లిలోని భారత వికాస పరిషత్ ఛారిటబుల్ ట్రస్ట్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో శర్మకు బహుమతితోపాటు రూ. 5 వేల నగదు ప్రోత్సాహకంగా అందివ్వనున్నారు. శర్మను ప్రజా పద్యం నిర్వాహకులు నారుమంచి వెంకట అనంతకృష్ణ, మారేపల్లి వెంకట పట్వర్ధన్, వీఆర్ గణపతి సహా పలువురు రచయితలు అభినందించారు.


రచయిత కటకం వెంకటరామ శర్మ

## ప్రకాశ్ గౌడ్ గెలుపునకు సైనికుల్లా పనిచేస్తాం

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 28: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ గెలుపునకు సైనికుల్లా పనిచేస్తామని సుల్తాన్‌పల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దండుఇస్తారి తెలిపారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2009 నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రకాశ్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. నాలుగోసారి ప్రకాశ్ గౌడ్‌ను లక్ష ఓట్ల మోజార్టీతో తెలిపించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వార్డు సభ్యుడు మాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌గౌడ్, కావలి ఈశ్వర్, సిద్ధుఖ్‌బాయి తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి మద్దతు తెలుపుతున్న సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దండుఇస్తారి, తదితరులు


కస్తూర్బా గాంధీ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర తదితరులు

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

బండ్లగూడ, అక్టోబర్ 28: పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర అధికారులకు సూచించారు. రాజేంద్రనగర్ రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ దీపాలు, ర్యాంపులు, మరుగదొడ్లు తదితర వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యాదయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, టౌన్ ప్లానింగ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వార్డు అధికారులు శ్రీశైలం, శంకరయ్య, సూర్యప్రకాశ్, వెంకటప్ప, కృష్ణయ్య, జగదీశ్వరి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో దుకాణంలో అగ్నిప్రమాదం



దుకాణ యాజమానిని పరామర్శిస్తున్న చైర్ పర్సన్ సుష్మా, తదితరులు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 28: విద్యుదాఘాతంతో చెప్పుల దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటన శంషాబాద్ పట్టణంలో అర్ధరాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి సమయంలో శంషాబాద్ పట్టణంలోని దేవా ఫుట్‌వేర్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేశారు. దుకాణ యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### దుకాణ యజమానికి పరామర్శించిన చైర్‌పర్సన్

శంషాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద దేవా ఫుట్‌వేర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో దుకాణ యజమానికి భారీగా నష్టం వచ్చిన్నట్లు తెలుసుకున్న శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన వెంకటేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కొన్నమొల్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, ప్రభాకర్ తదితరులు అక్కడికి చేరుకొని దుకాణ యజమానికి ధైర్యం చెప్పారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు



కొండాపూర్, అక్టోబర్ 28 : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తాండవ ఆర్ట్స్ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువులు మధుసూదన్ తన శిష్య బృందంతో కలిసి కూచిపూడి నృత్య ప్రదర్శనలిచ్చారు. తాండవ నృత్యకారి, శివాష్టకం, భామాకలాపం, జయదేవ అష్టపది, గజవదన బేడువే, శివరంజని తిల్లాన, ఆధ్యాత్మ రామాయణ కీర్తన, ఆనంద తాండవం, జయము జయము లలితకలవానికి, దేవదేవం భజే, మరకత మణిమయ అంశాలను అద్వైత, వైష్ణవి, సాత్విక, రిత్విక, శుక్తాచారి, సునీతలు కూచిపూడి నృత్యరూపకంలో నర్తించిన తీరు ఆకట్టుకుంది.